ఉద్యోగాలు ఇప్పిస్తామని వచ్చే కాల్స్‌ను నమ్మొద్దు

వరంగల్, జనవరి 29 : వైద్య ఆరోగ్య శాఖలో రెగ్యులర్ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ వచ్చే ఫోన్ కాల్స్‌ను నమ్మొద్దని డీఎంహెచ్‌వో అప్పయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల రెగ్యులర్ ఉద్యోగాలకు రాత పరీక్ష నిర్వహించామని, అభ్యర్థులకు ఎన్‌హెచ్‌ఎం నుంచి ఫోన్ చేస్తున్నామని ఫేక్ కాల్స్ వస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. కాల్స్ వచ్చిన వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లో లేదా సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నంబర్ 1930కు సమాచారం అందించాలని సూచించారు.

కెరీర్ గైడెన్స్ కౌన్సెలింగ్‌పై ఉపాధ్యాయులకు శిక్షణ

హనుమకొండ చౌరస్తా, జనవరి 29 : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ పాఠశాలలు, తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రతి పాఠశాల నుంచి ఒక్కొక్కరికి రెండు రోజుల శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి తెలిపారు. ఎంపికైన ఉపాధ్యాయుల జాబితాను ప్రధానోపాధ్యాయులకు పంపించామని, ఈ నెల 30 నుంచి 31వ తేదీ వరకు ప్రశాంత్‌నగర్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో జరిగే శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. 8, 9 తరగతుల విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అండ్ కౌన్సెలింగ్‌పై అవగాహన కల్పించడానికి ఉపాధ్యాయులకు ఈ శిక్షణ ఇస్తున్నామని, ఉపాధ్యాయులు సకాలంలో హాజరు కావాలని సూచించారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి మహిళ మృతి

నడికూడ, జనవరి 29 : మల్లన్నకుంట చెరువులో పడి మహిళ మృతి చెందిన ఘటన బుధవారం నడికూడ మండలంలోని సర్వాపూర్ గ్రామంలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సర్వాపురం గ్రామానికి చెందిన దండు రమేశ్ అతడి భార్య రమ (54) వ్యవసాయ కూలీలుగా పనులు చేస్తూ జీవిస్తున్నారు. కొన్ని నెలలుగా రమ మతిస్థిమితం సరిగ్గా లేకపోవడంతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్నది. ఈ క్రమంలో ఆమె ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందింది. దామెర ఎస్సై అశోక్ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహానికి పంచనామా చేసి పరకాల ఆస్పత్రికి తరలించారు.

టీజీఆర్ఎస్‌ఏ ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాజు

హనుమకొండ, జనవరి 29 : తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా వరంగల్ జిల్లాకు చెందిన కొమాండ్ల రాజును నియమించామని రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రాంరెడ్డి తెలిపారు. ఈ అవకాశం కల్పించిన తెలంగాణ జాక్ చైర్మన్ లచ్చిరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రాంరెడ్డి, ఇక్బాల్‌కు రాజు కృతజ్ఞతలు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **PEMBARLA RAVI** S/o **CHERALU**, Age: 38, Occu : AGRICULTURE, R/O., H.NO. 2-36, Village : KOLANPALLY, MNDL : RAYAPARTHI, DIST ; WARANGAL , STATE : TELANGANA. Changed my son name from **PENBARLA HOMNNATH** TO **PEMBARLA ABHIRAM** for all purposes.

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.

NTW-326545

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ఉపాధి సిబ్బంది సమ్మె బాట

- ఫిబ్రవరి 12 వరకు నల్ల బ్యాడ్జీలతో విధులకు..
- అభివృద్ధి పనులకు ఆటంకం
- ఇప్పటికే డీఆర్డీవోలకు వినతిపత్రాల అందజేత

నల్ల బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వర్తిస్తున్న ఉపాధి సిబ్బంది

హనుమకొండ, జనవరి 29 : ఉపాధి హామీ పథకం సిబ్బంది సమ్మెకు సిద్ధం అవుతున్నారు. తమ పెండింగ్ సమస్యలపై గళం విప్పేందుకు ఆందోళనకు దిగుతున్నారు. ఇందుకు సంబంధించి కార్యాచరణ వెల్లడించారు. ఈ నెల 28వ తేదీ నుంచి ఫిబ్రవరి 12వ తేదీ వరకు నల్లబ్యాడ్జీలు ధరించి రోజుకో తరహాలో నిరసన చేపట్టాలని రాష్ట్ర జేఏసీ నిర్ణయించింది. రాష్ట్ర జేఏసీ కార్యాచరణలో భాగంగా ఇప్పటికే జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, ఎంపీడీవోలకు ఉపాధి సిబ్బంది వినతిపత్రాలు అందజేశారు. ప్రభుత్వం స్పందించకుంటే సమ్మెకు వెళ్లడం ఖాయమని ఉపాధి సిబ్బంది స్పష్టం చేశారు. ఒక వేళ సిబ్బంది సమ్మెకు వెళ్తే పలు అభివృద్ధి పనులకు ఆటంకం కలుగనుందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులతో పాటు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఉపాధి పనుల గుర్తింపు తదితర అంశాలపై ప్రభావం పడే అవకావం ఉంది.

డీఆర్డీఏలో ఈజీఎస్ కీలక శాఖ..

జిల్లాలో మొత్తం 14 మండలాలు ఉండగా, వీటిలోని 12 గ్రామీణ మండలాల్లో ఉపాధి హామీ పథకం అమలవుతున్నది. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖలో ఈజీఎస్ కీలకమైన శాఖ. ఇందులో ఉపాధి హామీ ఏపీవోలు, ఈసీలు, క్షేత్ర సహాయకులు విధులు నిర్వర్తిస్తారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పే స్కేలు అమలు చేయడం లేదని, మూడు నెలలుగా వేతనాలు విడుదల చేయడం లేదని, అడ్మిన్ బిల్లులు చెల్లించడం లేదని, తమ సమస్యలను ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని, తాము ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో తప్పనిసరి పరిస్థితుల్లో ఆందోళన చేపట్టాల్సి వస్తున్నదని ఉపాధి హామీ సిబ్బంది తెలిపారు.

సిబ్బంది వివరాలు..

జిల్లాలోని 12 గ్రామీణ మండలాల పరిధిలో ఉపాధి హామీ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ మండలాల్లో ఎఫ్‌టీఎఫ్‌లు 78మంది, ఏపీవోలు 12, ఈసీలు 10, సీవో అండ్ ఏఏలు 20, టీఏలు 33, అడిషనల్ డీఆర్‌పీ ఒక్కరు, ప్లాంట్ మేనేజర్, హెచ్‌ఆర్ మేనేజర్, కాంట్రాక్ట్ సిబ్బంది ముగ్గురు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది 14, ఎఫ్ ఎలు 143 మంది ఉన్నారు.

ప్రభావం పడే పనులు..

ఉపాధి హామీ సిబ్బంది సమ్మె బాటపడితే గ్రామాల అభివృద్ధి పనులతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలపై ప్రభావం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి ఇటీవల గ్రామ సభలు నిర్వహించి తీసుకున్న దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్ చేయాల్సి ఉంది. అదే విధంగా ఉపాధి పథకంలో ఎంపిక చేసిన పనులను వచ్చే మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాల్సి ఉంటుంది. పంచాయతీరాజ్ పనులు సైతం నిలిచి పోయే అవకాశం ఉంది. ఇంకా ఉపాధి కూలీల హాజరు వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలో జాప్యం జరిగి కూలీలకు సకాలంలో వేతనాలు అందని పరిస్థితి నెలకొనే అవకాశం ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈజీఎస్ నిరసన కార్యక్రమాలపై డీఆర్డీవోను ఫోన్లో సంప్రదించగా స్పందించలేదు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

వేగం కన్నా ప్రాణం మిన్న

- నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోతున్న ప్రజలు
- కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, జనవరి 29 : వేగం కన్నా ప్రాణం మిన్న అనే విషయాన్ని ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాలని కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. చిన్న చిన్న తప్పిదాలు, నిర్లక్ష్యంతో ప్రతి సంవత్సరం చాలా మంది రోడ్డు ప్రమాదాల్లో విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని, తమపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల గురించి ఆలోచించాలని అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో గ్రామీణ వలంటీర్లు, స్వయం సహాయక సంఘాలకు జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పట్టణ ప్రాంతంతో పాటు గ్రామీణ ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేకపోవడంతో తరుచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ట్రాన్స్‌పోర్ట్, వరంగల్ పోలీస్ కమిషనర్ సహకారంతో ఈ నెల 17 నుంచి 31వ తేదీ వరకు రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపడం, కారు నడిపేటప్పుడు సీటు బెల్ట్ ధరించకపోవడం, నిబంధనలకు వ్యతిరేకంగా వాహనాలు పార్కింగ్ చేయడం, హెల్మెట్ పెట్టుకోకపోవడం, మితిమీరిన వేగం వంటి తప్పిదాల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని సూచించారు. అదేవిధంగా ఆపదమిత్ర కార్యక్రమంలో భాగంగా యువ వలంటీర్లకు అత్యవసర పరిస్థితుల్లో శిక్షణ ఇస్తామని తెలిపారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి కలెక్టరేట్ నుంచి అదాలత్ జంక్షన్ వరకు సాగిన అవగాహన ర్యాలీని ప్రారంభించారు. సమావేశంలో నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ అన్వేశ్, ట్రాన్స్‌పోర్ట్ డిప్యూటీ కమిషనర్ పుప్పాల శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ ముప్పాల శ్రీనివాస్, ఏపీడీ సుధీర్, జిల్లా ట్రెజరీ అధికారి ఆకవరపు శ్రీనివాస్‌కుమార్, సీఐ సీతారెడ్డి, నేషనల్ యూత్ అవార్డు గ్రహీత ఆకలపల్లి మధు, జేడీఎం శ్రీనివాస్, ఎస్సై రామారావు పాల్గొన్నారు.

స్పెషల్ చీఫ్ సెక్రటరీని కలిసిన కలెక్టర్..

టిట్రాన్స్ పోర్ట్, ఆర్‌అండ్‌బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్‌ను కలెక్టర్ ప్రావీణ్య మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం జిల్లాకు వచ్చిన స్పెషల్ చీఫ్ సెక్రటరీని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో కలిసి పూలమొక్క అందించారు. ఆర్‌అండ్‌బీ చీఫ్ ఇంజినీర్ రాజేశ్వర్‌రెడ్డి, ఆర్డీవో రమేశ్ రాథోడ్ ఉన్నారు.

ప్రజల సమష్టి కృషితోనే సమాజాభివృద్ధి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

కాజీపేట, ఫిబ్రవరి 29 : ప్రజల సమష్టి కృషితోనే సమాజాభివృద్ధి సాధ్యమని, ఆ లక్ష్యంతోనే బాల వికాస సంస్థ మహిళలను ప్రోత్సహిస్తున్నదని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. ఫాతిమానగర్‌లోని బాల వికాస పీడీటీసీ కేంద్రంలో బుధవారం 'సుస్థిర వ్యాపారం– మహిళా వికాసం' అనే అంశంపై రాష్ట్రస్థాయి మహిళా మహా సభ నిర్వహించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ఎంపీ కావ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు వేర్వేరుగా మాట్లాడుతూ.. మహిళా సాధికారత విద్య, ఆర్థిక స్థితిగతులపై ఆధారపడి ఉంటుందన్నారు. ఎంత పేదరికంలో ఉన్న చదువుకుంటే ఉజ్వల భవిష్యత్ సొంతమవుతుందన్నారు. కార్యక్రమంలో జనవికాస అధ్యక్షుడు లూర్దురెడ్డి మర్రెడ్డి, మెంబర్ హరీశ్, బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగం రెడ్డి శౌరిరెడ్డి, సీఎస్ఆర్‌బీ డైరెక్టర్ రాహుల్, పీడీటీసీ డైరెక్టర్ సునీతారెడ్డి, డీపీఎం అనిల్, డీఎంఎం రజిత, ఎన్ఐఆర్డీ రిసోర్స్ పర్సన్ సుధీర్ పాల్గొన్నారు.

మాజీ వైస్ చైర్మన్‌కు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పరామర్శ

విజయపాల్‌రెడ్డిని పరామర్శిస్తున్న ప్రవీణ్‌కుమార్

పరకాల, జనవరి 29 : మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డిని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పరామర్శించారు. ఇటీవల విజయపాల్‌రెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి మృతి చెందగా, విషయం తెలుసుకున్న ప్రవీణ్‌కుమార్ వెంకట్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బండి సారంగపాణి, శనిగరపు నవీన్, గొర్రె రాజు, నక్క చిరంజీవి, బొట్ల నరేశ్ పాల్గొన్నారు.

ప్రవీణ్‌కుమార్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు..

హసన్‌పర్తి : బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను 65 డివిజన్‌లోని దేవన్నపేట టోల్ గేట్ వద్ద మండలాధ్యక్షుడు బండి రజినీకుమార్ కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారు. రాజు, మైకేల్, నాగరాజు, సుమన్, వేణుగోపాల్, అనిల్, రమేశ్ ఉన్నారు.

బీసీ రాజకీయ యుద్ధభేరిని విజయవంతం చేయాలి

హనుమకొండ చౌరస్తా, జనవరి 29 : ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఫిబ్రవరి 2న జరిగే బీసీ రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం జాయింట్ సెక్రటరీ డాక్టర్ కూరపాటి రమేశ్ పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో యుద్ధభేరి సభ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 77 సంవత్సరాల నుంచి బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ బీసీ రాజకీయ యుద్ధభేరి సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ వర్తింపజేయాలని, అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొండ వీరస్వామి, డాక్టర్ చందా మల్లయ్య, పరశురాములు, కుసుమ సూర్యకిరణ్, పాము సత్యనారాయణ, రాము పాల్గొన్నారు.

ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, ధర్మసాగర్ : బీసీ కులాల హక్కుల కోసం వచ్చే నెల 2న తలపెట్టిన బీసీ గర్జనను విజయవంతం చేయాలని 'కుడా' మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ కోరారు. మహాగర్జన పోస్టర్లను ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరు ప్రజా గ్రంథాలయంలో ఆవిష్కరించారు. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరి గౌడ్, బీసీ సంఘాల నాయకులు శ్రీనివాస్‌గౌడ్, గట్టు నరేశ్, శ్రీపతి రవీందర్ గౌడ్, తంగెడ నగేశ్, గడ్డం రవి, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, అశోక్‌ముఖర్జీ, వంగ రవీందర్, సంగ సంపత్, అప్పని పద్మ పాల్గొన్నారు. బీసీ గర్జన మహాసభ వాల్ పోస్టర్లు ధర్మసాగర్‌లో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ పిట్టల సత్యనారాయణ ఆవిష్కరించారు. మహేందర్, వెంట్రాజం పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బీసీ ఇంటలెక్చువల్ ఫోరం జాయింట్ సెక్రటరీ డాక్టర్ కూరపాటి రమేశ్, సభ్యులు

కార్పొరేటర్లకు దిశానిర్దేశం చేస్తున్న వినయ్ భాస్కర్

కార్పొరేటర్లతో దాస్యం సమావేశం

హనుమకొండ, జనవరి 29 : గ్రేటర్ వరంగల్ కౌన్సిల్ సమావేశం నేపథ్యంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లతో పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. బుధవారం బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరయ్యారు. డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కౌన్సిల్‌లో చర్చించాలని కార్పొరేటర్లకు దాస్యం దిశానిర్దేశం చేశారు.

కేయూలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు

ఉద్యోగాలు క్రమబద్ధీకరించాలి

కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల బైక్ ర్యాలీ

హనుమకొండ చౌరస్తా, జనవరి 29 : సుదీర్ఘకాలంగా పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగానే క్రమబద్ధీకరించాలని కోరుతూ బుధవారం కేయూ మొదటి గేటు నుంచి అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆర్డినేషన్ కమిటీ నేతలు మాదాసి కనకయ్య, సతీశ్, శ్రీధర్‌కుమార్ లోధ్, సాదు రాజేశ్, జల సత్య మాట్లాడుతూ.. కాకతీయ యూనివర్సిటీలో అన్ని విభాగాల్లో మెజారిటీగా కాంట్రాక్ట్ అధ్యాపకులు విద్యాబోధన చేస్తున్నారని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో కాంట్రాక్ట్ అధ్యాపకులు సీహెచ్ నాగేశ్వరరావు, శ్రీనివాస్, నాగయ్య, ప్రసాద్, సంగీత్, సూర్యనారాయణ, తూర్పాటి వెంకటేశ్, మధుకర్, కవిత, స్వప్న, రాధిక, రమాదేవి, సునీత, కల్పన పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి

నిట్‌లో పరిశోధక విద్యార్థులకు క్రికెట్ పోటీలు

హనుమకొండ చౌరస్తా, జనవరి 29 : నిట్ స్టేడియంలో స్కాలర్స్ ప్రీమియర్ లీగ్‌ను డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి ప్రారంభించారు. పరిశోధక విద్యార్థులు, స్టూడెంట్స్ యాక్టివిటీ సెంటర్ వరంగల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ లీగ్‌లో మొత్తం 10 జట్లు పాల్గొననున్నట్లు తెలిపారు. పరిశోధక విద్యార్థులు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి సూచించారు. ప్రొఫెసర్ శ్రీనివాసాచార్య (డీన్ ఆఫ్ స్టూడెంట్స్ వెల్ఫేర్), ప్రొఫెసర్ రవి కుమార్ (సీనియర్ ప్రొఫెసర్, స్పోర్ట్స్ సెంటర్ హెడ్), ప్రొఫెసర్ హీరాలాల్, ప్రశాంత్, హరి హాజరయ్యారు. ఈ టోర్నమెంట్ సమన్వయకర్తలుగా పరిశోధక విద్యార్థులు బాలాజీ హాన్ (మెకానికల్ ఇంజినీరింగ్), హరిప్రసాద్ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్), కిశోర్‌బాబు(మెకానికల్ ఇంజినీరింగ్), ఓలివ్ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్), గణేశ్ గుగులోత్ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్), భారత్ (సివిల్ ఇంజినీరింగ్) వ్యవహరించారు.



మాట్లాడుతున్న ఎల్‌హెచ్‌పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ నాయక్

సేవాలాల్ జయంతిని సెలవు రోజుగా ప్రకటించాలి

హనుమకొండ చౌరస్తా, జనవరి 29 : లంబాడా గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని ఎల్‌హెచ్‌పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్‌నాయక్ డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఉన్న 12 కోట్ల బంజారాలు మాట్లాడే బొర్రోబిలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలన్నారు. రాష్ట్రంలో 40 స్థానాల్లో లంబాడా గిరిజనుల ఓట్లతో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రేవంత్‌రెడ్డి తమకు మంత్రివర్గంలో స్థానం ఇవ్వకపోవడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. నేతావత్ శ్రీనివాస్ నాయక్, బానోత్ గోవిందనాయక్, అఖిల్‌నాయక్, సురేశ్‌నాయక్, నరసింహనాయక్ పాల్గొన్నారు.

అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలి

సమావేశంలో పాల్గొన్న మధుసూదన్

హనుమకొండ, జనవరి 26 : రానున్న వేసవిలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రణాళికలో మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని టీజీఎన్పీడీసీఎల్ ఇన్‌చార్జి డైరెక్టర్, హనుమకొండ సర్కిల్ నోడల్ ఆఫీసర్ మధుసూదన్ డీఈ, ఏడీఈ, ఏఈలను ఆదేశించారు. బుధవారం నక్కల గుట్టలోని సర్కిల్ కార్యాలయంలో వేసవిలో విద్యుత్ డిమాండ్‌పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 33కేవీ లైన్‌లో ఓవర్‌లోడ్ అధిగమించేందుకు కండక్టర్ సామర్థ్యం పెంచేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. అలాగే 33/11కేవీ సబ్‌స్టేషన్లలో ఎక్కువ కెపాసిటీ ట్రాన్స్‌ఫార్మర్లు బిగించామన్నారు. నక్కలగుట్ట, యాదవనగర్, కేయూ సబ్‌స్టేషన్ల సామర్థ్యం పెంచినట్లు తెలిపారు. ఆర్ఈసీ (నిట్), ఎల్కతుర్తి, దామెర సబ్ స్టేషన్ల సామర్థ్యం పెంచేందుకు ప్రణాళిక రూపొందించామని వచ్చే నెల నాటికి పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. 11 కేవీ ఫీడర్లలో ఓవర్‌లోడ్ అధిగమించేందుకు అవసరమైన పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 397 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లపై లోడ్ ఉన్నట్లు గుర్తించగా, 39 ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం పెంచామని, 358 పనులకు ప్రతిపాననలు పంపినట్లు వివరించారు. మావేశంలో జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్ వెంకటరమణ, ట్రాన్స్‌కో ఎస్ఈ రవీంద్ర, డీఈలు విజేందర్‌రెడ్డి, సామ్యా నాయక్, సాంబారెడ్డి, దర్శన్ కుమార్ పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్స్‌లో సీసీ కెమెరాల నిఘా వద్దు

హనుమకొండ చౌరస్తా, జనవరి 29 : ఇంటర్ ప్రాక్టికల్ పరీక్ష హాళ్లల్లో సీసీ కెమెరాలు పెట్టొద్దని కోరుతూ బుధవారం హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో మంత్రి సీతక్కను వరంగల్ ప్రైవేట్ జూనియర్ కాలేజీల యాజమాన్యం బాధ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరపాలని ఇంటర్ బోర్డు కొత్త నిబంధనలు పెట్టిందని, ఇంజినీరింగ్, మెడికల్, డిగ్రీ, పీజీ ప్రాక్టికల్ పరీక్షలకు సీసీ కెమెరాల నిబంధన లేదని, వెంటనే ఎత్తివేయాలని మంత్రిని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, జనవరి 29 : హనుమకొండ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కేయూ, బాలసముద్రం సబ్‌స్టేషన్ల పరిధిలోని కిషన్‌పుర, లష్కర్‌బజార్, పద్మాక్షికాలనీ, శివముక్తిధామం, రాజ్‌పుత్‌వాడ, జయ కళాశాలల ఏరియాల్లో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

జాతీయ స్థాయి పోటీలకు గురుకుల విద్యార్థులు

మడికొండ, జనవరి 29 : మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు టెన్నికాయిట్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ దాసరి ఉమామహేశ్వరి తెలిపారు. ఈ నెల 26న హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో 9వ తరగతి విద్యార్థినులు శరణ్య, జ్యోతి, అంజలి ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. వీరు 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 3 వరకు చెన్నైలోని వెలమల్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించనున్న 41వ టెన్నికాయిట్ జూనియర్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. విద్యార్థులు, పీడీ పద్మ, పీఈటీ సరితను ప్రిన్సిపాల్ అభినందించారు.

నేత్రాల సేకరణ

మడికొండ, జనవరి 29 : మడికొండలో నిగ్గల సాంబయ్య గుండె నొప్పితో మృతి చెందగా, ఆయన భార్య రాజేశ్వరి, కుటుంబ సభ్యుల అనుమతి మేరకు తెలంగాణ నేత్ర, అవయవ, శరీర దాతల అసోస